సూర్య
దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శనివారం | 20 | జూలై | 2024 | పేజీలు : 10




మాత్రా, సర్వమంగళ మాతగా దర్శనమిచ్చిన శ్రీ భద్రకాళీ అమ్మవారు

పదునాల్గవ రోజుకు చేరుకున్న శాకంబరీ నవరాత్ర మహోత్సవాలు



2 లో





# ముసురేసింది....

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూన్ 19: నిన్న , మొన్నటి వరకు వర్షాలు లేక ఆందోళనకు గురైన రైతులు జోరు వానలతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ప్రభావంతో ఉమ్మడి జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా జయశంకర్ భూపాలపల్లి, ములుగులో అత్యధిక వర్షం నమోదు కాగా ఉమ్మడి జిల్లాలో జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ మిగతా 2లో..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వర్షం

ఉప్పొంగి ప్రవహిస్తున్న బోగత జలపాతం

కాటారం మండలంలో వరద ఉధృతికి కొట్టుకుపోయిన ట్రాలీ

పెరుగుతున్న గోదావరి

జిడబ్ల్యూఎంసిలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు

## ఆగష్టు 15 కల్లా కాళోజీ కళాక్షేత్రం పనులు పూర్తి చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



2 లో

శాకాంబరీ అవతారంలో భద్రకాళి మాత

8 లో



## పని చేస్తున్న షాపులోనే చోరీ చేసిన ఘరానా దొంగ అరెస్టు

52 లక్షల విలువ గల బంగారం స్వాధీనం

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



2 లో




# వసతి గృహానికి వంట మనుషులే దిక్కు



**బాలికల వసతి గృహానికి రక్షణ కరువు**

**కూలిన ప్రహరీ పనిచేయని సీసీ కెమెరాలు, కురుస్తున్న గదులు**

**తాగునీటికి తప్పని తిప్పలు**

**నైట్ వాచ్ మెన్ లేక ఇబ్బందులు**

**ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థినిల తల్లిదండ్రులు**

**అడ్మిషన్‌లు రద్దు చేసుకునే ప్రయత్నం**

**సగానికి పైగా ఇంటి ముఖం పట్టిన విద్యార్థినిలు**



గణపురం జులై 19 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహానికి వంట మనుషులే దిక్కయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న వార్డెన్ సరిగా విధులకు రాకపోవడంతో పాటు ఆమెకు పలుచోట్ల ఇన్చార్జి బాధ్యతలు ఉండడంతో వసతి గృహం నిర్వహణ పూర్తిగా అస్తవ్యస్తమైంది. ప్రభుత్వాలు మారినా వసతి గృహాల నిర్వహణ మాత్రం మారడం లేదు. ఒకపక్క బడిబాట పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని ర్యాలీలు చేస్తూ ప్రచారం చేస్తున్న ప్రభుత్వం వాటి నిర్వహణలో మాత్రం పూర్తిగా విఫలం మవుతుంది. ఉదాహరణకు గణపురం మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహమే ఇందుకు సాక్ష్యం వివరాల్లోకి వెళితే ఇతర ప్రాంతాల నుండి వచ్చి స్థానిక మోడల్ పాఠశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థినిలకు ప్రత్యేకంగా ఈ వసతి గృహంలో అవకాశం కల్పిస్తారు. పాఠశాల ప్రారంభంలో సుమారు 60 మంది బాలికలు ఉండగా ప్రస్తుతం కేవలం 25 మందికే పరిమితమయ్యారు. వసతి గృహానికి ఎలాంటి రక్షణ లేకపోవడంతో తమ పిల్లలను ఇంటికి తీసుకెళ్తున్నారు. ఈ విద్యా సంవత్సరంలో మోడల్ పాఠశాలలో అడ్మిషన్ పొందడంతో విద్యార్థినిల తల్లిదండ్రులు ఎంతో ఆనందంగా సమీపంలోనే వసతి గృహం ఉండడంతో అక్కడ చేర్పించి ధీమాగా ఉన్నారు కానీ రోజులు గడుస్తున్న కొద్దీ విద్యార్థినిల పరిస్థితి దయనీయంగా మారింది ఊరి చివరన ఉన్న వసతి గృహానికి వాచ్ మెన్ లేకపోవడంతో రాత్రి వేళల్లో కొందరు వ్యక్తులు నేరుగా వసతి గృహ ప్రాంగణంలోకి వచ్చి వెళ్తున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా పాఠశాలలో మరుగుదొడ్లు తాగునీటి వసతి సరిగా లేకపోవడంతో విద్యార్థినిలు బయటకు చెప్పుకోలేక





మానసికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వసతి గృహానికి ఉన్న ప్రహరీ గోడ కూడా పూర్తిగా కూలిపోవడంతో పాటు సీసీ కెమెరాలు కూడా పనిచేయడం లేదు వర్షం పడితే గదులు కురుస్తుండడంతో ప్లాస్టిక్ డబ్బాలను పెట్టి కాలం వెళ్ళదీస్తున్నారు. అధికారులు ఎవరూ వసతి గృహాన్ని పరిశీలించకపోవడం విద్యార్థుల ఇబ్బందులను తెలుసుకోకపోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వార్డెన్ అందుబాటులో లేకపో వడంతో వంట మనుషులే పూ ర్తిగా తమ ఆధీనం లోకి తీసు కొని విద్యార్థులకు తమకు తో చింది పెట్టి మమా అనిపిస్తు న్నారు. పరిస్థితి ఇలాగే కొన సాగితే ప్రస్తుతం వసతి గృహం లో ఉన్న 25 మంది విద్యార్థి నిలు కూడా ఇంటి ముఖం పట్టే పరిస్థితి కనిపిస్తోంది ఇప్ప టికైనా జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థులకు ఎలాం టి ఇబ్బందులు లేకుండా చూడాలని వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.




---



## ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు

**పోతుల వాయి వాగుపై హై లెవెల్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి**

కాటారం, జూలై 19, మేజర్ సూర్య, న్యూస్: గత రెండు రోజుల కురుస్తున్న భారీ వర్షాల వలన కాటారం మండలంలోని పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. పంట పొలాలు చెరువులు, వాగులను తలపిస్తున్నాయి. గురువారం రాత్రి, శుక్రవారం వేకువ జామున కురిసిన భారీ వర్షాలకు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో మండలంలో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దామరకుంట-గుండ్రాత్ పల్లి మార్గ మధ్యలో ఉన్న అలుగు వాగు వృద్ధుత్రంగా ప్రవహించడంతో గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయా యి. అలుగు వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో వాగు ఉధృతి ని గమనించకుండా డ్రైవర్ ముందుకు వెళ్లడంతో వాహనం వాగులో కొట్టుకపోయింది. వాహన డ్రైవర్ నీ గ్రామస్తులు రక్షించారు. పోతుల వాయి వాగు ఉధృతంగా ప్రవహించడంతో సుమారు మూడు గంటలసేపు రాకపోకలు నిలిచిపోయాయి. గతంలో ఒక వ్యక్తి ఈ వాగులో పడి మృతి చెందారు. చిన్నపాటి వర్షానికి వాగు పొంగి ప్రవహి స్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహ ముత్తా రం, చింతకాని గ్రామ ప్రజలతోపాటు విద్యార్థులు పాడరాని పాట్లు పడుతున్నారు. చిన్నపాటి వర్షం కురిసిన పై పొలాల్లో నీరు వాగుకు చేరు కొని వృద్ధుతంగా ప్రవహించడంతో పోతుల వాయి వద్ద ఉన్న బ్రిడ్జి వద్ద పొంగి రాకపోకలు నిలిచిపోతున్నాయి. రహదారుల్లో మహముత్తా రం, కాటారం తిరిగే ఆర్టీసీ బస్సులు, పాఠశాల బస్సులు ఇతర వా హ నాలు నిలిచిపోతున్నాయి. దీంతో చిన్నపాటి వాహనదారులు వర్షాకా లం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు, పాలకు లు దృష్టి సారించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయా గ్రామ ప్ర జలు, ప్రయాణికులు కోరుతున్నారు. పలు వాగుల వద్ద పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు కల్వర్టుల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.

## రైతు రుణమాఫీ హర్షణీయం

**మండలకాంగ్రెస్ నాయకురాలుమంగమ్మ**

**ముఖ్యమంత్రి చిత్రపటానికి**

**పాలాభిషేకంచేసిన మహిళలు**



నెల్లికుదురు, జూలై 19, మేజర్ న్యూస్ (సూర్య): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిరైతు రుణమాఫీచేయడం హర్షనీయమనిమండల కాంగ్రెస్ నాయకురాలుజానపాటి మంగమ్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోనిఅంబేద్కర్ సెంటర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎంపీ బలరాం నాయక్,ఎమ్మెల్యే మురళి నాయక్ చిత్రపటాలకు మహిళలతో కలిసిమంగమ్మ పాలాభిషేకం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం మాటఇస్తేమడిమతిప్పదని,ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేది కాంగ్రెసులోనేనని అన్నారు.మహిళలకు అందించిన ఉచిత బస్సు సౌకర్యంతో పాటుగా మహాలక్ష్మి పథకాన్ని త్వరలోనే అమలు పరచాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలోరత్నపురం సోమక్క,ఎస్.కె రంజాన్ బి,వస్కర్ల వాణి,మద్ది లచ్చమ్మ,ఇస్లావత్ మంగమ్మ,వడ్లకొండ అనసూయ తోపాటుగా కాంగ్రెస్ సీనియర్ నాయకులుజీలకర్ర యాలాద్రి ఉన్నారు.

### పామునూరులో అమ్మమాట..

## అంగన్వాడీ బాట ర్యాలీ



స్టేషన్ ఘనపూర్, జులై19,మేజర్ న్యూస్(సూర్య): చిన్న పిల్లల్నీప్రైవేటు పాఠశాలకు పంపించకుండా పోషకాహారాలు అందిస్తున్న అంగన్వాడీ స్కూళ్లకు పంపించాలని సీడీపీవో ఫ్లోరెన్స్ అన్నారు. స్టేషన్ ఘనపూర్ మండలం పామునూరు గ్రామంలో అంగన్వాడీ టీచర్లు సుజాత, విజయలక్ష్మి ఆధ్వర్యంలో అమ్మమాట అంగన్వాడీ బాట ర్యాలీని గురువారం నిర్వహించారు. అనంతరం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన సీడీపీవో ఫ్లోరెన్స్ మాట్లాడారు. దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేని చిన్నపిల్లలకు అందుబాటులో ఉండాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు అవి ప్రీప్రైమరీ స్కూళ్ళు అయ్యాయని అందులో నర్సరీ, ఎల్ కేజీ,యుకేజీ, ఆటపాటలతో కూడిన విద్యను అంగన్వాడీ టీచర్లు అందిస్తున్నారని పేర్కొన్నారు.పిల్లలకు బాలామృతం అందించడం జరుగుతుందని, కావున తల్లులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని సీడీపీవో కోరారు. అదేవిధంగా ఈ కేంద్రాలలో గర్భిణీలు,బాలింతలకు ఆరోగ్యలక్ష్మి ద్వారా రోజు అన్నము,ఆకుకూర పప్పు,200 గ్రాముల పాలు, కోడిగుడ్డు అందించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ దివ్య, మాజీ సర్పంచ్ కోతి రేణుకారాములు, మాజీ ఎంపీటీసీ ఇనుగాల రజితరాజిరెడ్డి,పంచాయతి కార్యదర్శి సునీల్, పాఠశాల హెచ్ ఎం, ఆశా కార్యకర్తలు, వివోఏ లు,గర్భిణీలు,తల్లులు,గ్రామ ప్రజలు,మహిళ సంఘాలు పాల్గొన్నారు.

## ఇళ్ళ పట్టాలు ఇప్పించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేనికి గుడిసె వాసుల వినతి



కురవి జూలై 19, మేజర్ న్యూస్ (సూర్య): గత సంవత్సరం కురవి శివారులో సిపిఐ ఆధ్వర్యంలో వేసిన గుడిసె వాసులకు పట్టాలిప్పించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకి గుడిసె వాసులు వినతిపత్రం ఇచ్చారు. సానుకూలంగా స్పందించిన కూనంనేని నియోజకవర్గ ఎమ్మెల్యే, సంబంధిత మంత్రి గారితో చర్చించి అర్హులైన వారందరికీ పట్టాలు, గృహ జ్యోతి కింద ఇళ్లను మంజూరు చేసే విధంగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బి విజయ సారధి, జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, కరణం రాజన్న, పోగుల శ్రీనివాస్ గౌడ్, బూర్గుల కృష్ణ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఒకరి మృతి

### నివాళులర్పించిన ఏకలవ్య సంఘం బాధ్యులు



చెన్నారావుపేట జూలై 19 (సూర్య మేజర్ న్యూస్): అనారోగ్యంతో ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని ఎల్లాయగూడెం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఇదే గ్రామానికి చెందిన రాయపురం పెద్ద మల్లయ్య గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందినట్లు తెలిపారు. విషయాన్ని తెలుసుకున్న ఏకలవ్య సంఘం బాధ్యులు ఆయన స్వగృహానికి చేరుకొని మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ పరమార్శలో ఏకలవ్య సంఘం మండల అధ్యక్షులు పులిశేరు జంపయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురి శ్రీను, పులిశేరు సమ్మయ్య, పులిశేరు వెంకటేష్, రాయపురం అశోక్, పల్లకొండ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## రేసులబోడు తండాలో వైద్య శిబిరం



చెన్నారావుపేట జూలై 19 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ ఆదేశాల మేరకు మండలంలోని అమీనాబాద్ సబ్ సెంటర్ పరిధిలోని రేసుల బోడు తండాలో వర్షాకాలంలో కీటక జనిత వ్యాధులు, దోమల వ్యాప్తిని నియంత్రించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా డ్రైడే, ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.శుక్రవారం డ్రైడేలో భాగంగా డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందకుండా నివాస ప్రాంతాలలో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో దోమలను లార్వా దశలోనే నిర్మూలించేందుకు నీరు నిలువ ఉన్నచోట ఆయిల్ బాల్స్ ను వేశారు.అలాగే గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి 30 మందికి రక్త పరీక్షలు చేపట్టి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని యమున, ఏఎన్ఎం పుష్పలీల, హెల్త్ అసిస్టెంట్ మండల లింగమూర్తి, ఆశ కార్యకర్తలు, నాగలక్ష్మి, విజయ, పాల్గొన్నారు.

### నిరుపేదలకు ఇండ్ల స్థలాలు డబుల్ బెడ్ రూమ్‌ల నిర్మాణం కోసం

# ఉద్యమాన్ని ఉద్భృతం చేస్తాం

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్



వేలేరు జూలై 19 సూర్య న్యూస్ : సిపిఐ వేలేరు మండల సమితి ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందచేశారు.జిల్లా వ్యాప్తంగా రెండు సంవత్సరాల క్రితం నుండి ఇళ్ల స్థలాలు..డబల్ బెడ్ రూమ్ ల నిర్మాణం చేపట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో అనేక భూపోరాటాలు కొనసాగుతున్నాయి.. అందులో భాగంగానే వేలేరు మండలంలోని వివిధ గ్రామాలలో ని నిరుపేదలు బడుగు బలహీన వర్గాల చెందిన ప్రజలు ఇండ్ల స్థలాలు లేక బిక్కుబిక్కుమంటూ తాత ముత్తాతల వారసత్వంగానే కొనసాగుతున్న ఇళ్లలోనే జీవితాలలో గడుపుతున్నారని ఇలాంటి వారికి ఇండ్ల స్థలాలు ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ రాష్ట్ర నాయకుడు ఆదారి శ్రీనివాస్ హెచ్చరించారు , పీచర, కన్నారం గ్రామాలలో ప్రభుత్వ భూములను సాగు చేసుకుని జీవిస్తున్నారని గతంలో పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేకసార్లు విన్నవించినా పేదల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చేసి ప్రజలను నిరోత్సాహపరిచిన చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వం కు ఉందని అన్నారు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ఇండ్ల స్థలాలు.. పక్కా ఇల్లు నిర్మించుటకై.. డబల్ బెడ్ రూమ్ లు నిర్మిస్తామని గత ఎన్నికలలో హామీ ఇచ్చింది. కాబట్టి హామీని అమలు చేయాలని వేలేరు మండల తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ వేణుగోపాలకు వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఆదరి శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేదలకు బడుగు బలహీన వర్గాలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కేంద్రంలో కొనసాగుతున్న ఎన్డీఏ ప్రభుత్వం ఈ ప్రాంతంలో భారీ పరిశ్రమ లు.. ఏర్పాటుచేసి, నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని.. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పగించడం సరైంది కాదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ రంగ సంస్థలను లక్షలాది కోట్ల రూపాయలు కార్పొరేట్ కంపెనీలకు రాయితీల పేరు మీద అప్పగించి ప్రజల సంక్షేమం మరిచారని ఇటీవల బొగ్గు గనులు వేలం వేస్తామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అనడం ఈ ప్రాంతంలో సింగరేణి సంస్థ ద్వారా వేలాదిమందికి జీవనోపాధి కలిగిన సంస్థలకూడా నిర్వీర్యం చేస్తూ నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేట్ గుత్తా పెట్టుబడిదారులకు అప్పగించడం ఈ ప్రాంత ప్రజల కు గుడిబండగా తయారవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే ఈ ప్రాంత ప్రజలను దృష్టిలో పెట్టుకొని సింగరేణి సంస్థకు బొగ్గు గనులు వేలం వేయకుండా సింగరేణి సంస్థ ను కట్టబెట్టాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ వేలేరు మండల కార్యదర్శి గడ్డమీద శంకరయ్య సిపిఐ నాయకులు ఆదరి రమేష్ తదితరులు పాల్గొన్నారు .

## రుణమాఫీ పై సర్వత్రా హర్షం

**-సోనియా,రాహుల్ గాంధీ,సిఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ ల చిత్రపటాలకు క్షీరాభిషేకం**

**-సి.ఎం సినిమా త్వరలోనే ప్రారంభం**

**డైరెక్టర్ భయ్య వెంకటనరసింహరాజ్**




కురవి,జూలై, 19, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్రంలో రైతులు రుణమాఫి పై హర్షం వ్యక్తం చేస్తూ,మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని గుండ్రాతిమడుగు గ్రామంలో రైతు వేదిక లో రైతులు సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోనియాగాంధీ,రాహుల్ గాంధీ,డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ చిత్రపటాలకు రైతుల తో కలిసి సినిమా రచయిత నిర్మత డైరెక్టర్,జాతీయ బిసి చైతన్య సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భయ్య వెంకట నరసింహా రాజ్ క్షీరాభిషేకం చేశారు.అనంతరం రైతు వేదిక హాల్లో వి.వి.సెట్ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా భయ్య వెంకట నరసింహా రాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని త్వరలోనే 'సిఎం'అనే సినిమ షూటింగ్ ని మహబూబాబాద్ జిల్లాలోని ప్రారంభం చేస్తున్నామన్నారు.తెలంగాణ విద్యార్థుల బలిదానాలు చూడలేక సోనియా గాంధీ అడిగిన వెంటనే తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ లో ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీకి శ్రీకారం చుట్టారన్నారు.రైతులకు వ్యవసాయానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీఠ వేస్తున్నారన్నారు.రెండు లక్షల రుణమాఫీ మూడు విడతలుగా మొదటి విడుత లక్ష రూపాయలు మాఫీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. పంద్రాగస్టు లోపు మొత్తం రుణమాఫీ చేసే దిశగా రూపకల్పన చేస్తున్నారన్నారు..తెలంగాణ రైతులు సీఎం కి రుణపడి ఉంటారన్నారు., భారతదేశం చరిత్రలోనే కనివిని ఎరగని రైతుల రుణమాఫీ చేయడం అంటే సామాన్య విషయం కాదని ఇచ్చిన మాటను మడమ తిప్పకుంట నెరవేర్చిన మహనీయుడు రేవంత్ రెడ్డి అని ఆయన కొనియాడారు.చరిత్ర సృష్టించాలన్న చరిత్ర తిరగరాయాలన్న అది కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం, సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకట్ రెడ్డి,మాజీ ఆలయ చెర్మన్ రామునాయక్, వ్యవసాయ అధికారులు,రెవిన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు .

## సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతిల చిత్రపటానికి క్షీరాభిషేకం




చెన్నారావుపేట జూలై 19 (సూర్య మేజర్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడాన్ని హర్షిస్తూ మండలంలోని లింగగిరి గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిల చిత్రపటానికి శుక్రవారం క్షీరాభిషేకం నిర్వహించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పులి మంజుల అశోక్, మాజీ సర్పంచ్ లు మదారపు భాస్కర్, బొమ్మనపల్లి గణేష్, గ్రామ అధ్యక్షులు చిందం కుమార్ లు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిల చిత్రపటానికి క్షీరాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు. రైతులకు రుణమాఫీ చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాదారపు చరణ్, చంద్రయ్య, ప్రభాకర్, కుక్కల అశోక్, సాగర్, చిన్న వెంకన్న, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి ప్రభావం పెరిగింది ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

### నూతన పరిజ్ఞానంతో గోదావరి కరకట్ట నిర్మాణ పనులు

ఏటూరునాగారం.జులై 19. మేజర్ న్యూస్ సూర్య: గోదావరి ప్రభావం పెరిగింది ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. శుక్రవారం ఏటూరు నాగారం మండలంలోని రామన్నగూడెం కరకట్ట మరమ్మతు పనులను, దొడ్ల, కొండాయి బ్రిడ్జి గోదావరి వరద ఉధృతి ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 65 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని, వచ్చే మూడు రోజులు భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపిన దృష్ట్యా మండల ప్రత్యేక అధికారులు తహసిల్దార్లు, ఎంపీడీఓలు, ఎం పి ఓ లు, పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ఐదు మండలాల్లో 80 ముంపు ప్రాంతాలను గుర్తించామని చెరువులు వాగుల దగ్గర ఉన్నటువంటి సుమారుగా 1000 నుండి 2000 మందిని పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని తెలిపారు. వరద ముంపుకు గురవుతున్న వాజేడు ,వెంకటాపురం, ఏటూరు



నాగారం, మంగపేట, కన్నాయి గూడెం మండలాలలో 135 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. దీనితోపాటు సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాల్లో లక్నవరం నుండి రెండు బోట్లను సమకూర్చుకున్నామని అదేవిధంగా ఎన్డీ ఆర్ఎఫ్ టీం తో పాటు నాలుగు బోట్లు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. గోదావరి పరిహార ప్రాంతాలలోని గ్రామాలకు గోదావరి జలాలతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నూతన పరిజ్ఞానంతో కరకట్ట నిర్మాణంలో చేపట్టడం జరుగుతుందని, ప్రస్తుత సమయంలో ఎగువేల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి ఉధృతి పెరిగిన దృశ్య ముంపు గ్రామాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గత పక్షం రోజుల క్రితమే మంత్రి సీతక్క తో కలిసి కరకట్ట నిర్మాణ పనులను పరిశీలించడం జరిగిందని, దానికి సంబంధించిన పనులు ప్రారంభించడానికి అధికారులు సంబంధిత కాంట్రాక్టర్ సిద్ధంగా ఉన్నారని, నూతన పరిజ్ఞానంతో నిర్మించే ఈ పనులు శాస్త్రంగా ఉండబోతున్నాయని అన్నారు. జిల్లాలోని పలు లోతట్టు ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేయడమే కాకుండా వారికి నెలకు సరిపడే నిత్యవసర వస్తువులను సిద్ధం చేశామని, అత్యవసర సమయాలలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి బోట్లను ఏర్పాటు చేయడమే కాకుండా ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను నియమించామని ఆయన తెలిపారు. వీటితోపాటు అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉన్నారని వివరించారు. గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో కరకట్ట కొట్టుకపోకుండా నూతన నిర్మాణం ఎంతగానో దోహదపడుతుందని, రానున్న రోజులలో గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని వివరించారు. జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాకాలంలో ఎమర్జెన్సీ బృందాలను అప్రమత్తంగా ఉండాలన్నారు.వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. అత్యవసర సేవలకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనలు మేరకు రానున్న ఐదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ సమయంలో వర్షం వస్తుందో తెలీదు కాబట్టి ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పొంగి పొర్లే నది నాలాలు దాటకుండా గ్రామాలలో టాం టాం ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.



పొంగిపొర్లే వాగులు, రహదారుల్లో ప్రజలు రవాణా చేయకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని సూచిక బోర్డు ఎర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ప్రజలు అత్యవసర సేవలకు తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ కార్యదర్శులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నెంబర్. 6309842395. ల్యాండ్ లైన్ నెంబర్ 08717-293246 లకు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.వరద ఉధృతి ఎక్కువ ఐతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డి సి ఎస్ ఓ రాంపతి, ఇరిగేషన్ ఈ ఈ జగదీశ్వర్, కాంట్రాక్టర్, తహసిల్దార్ జగదీష్, ఎంపి డి ఓ రాజ్య లక్ష్మి, ఎంపి ఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

---

### ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

కాజీపేట , జూలై 19, మేజర్ న్యూస్: ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం కాజీపేట దర్గాలోని బస్తీ దవాఖానను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానకు సంబంధించిన గదులను, వైద్యులు, సిబ్బంది, ప్రజలకు వైద్య సేవలు అందించే రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. వైద్యులు సిబ్బంది హాజరు గురించి కలెక్టర్ ఆరా తీశారు. వైద్య సేవల కోసం అక్కడికి వచ్చిన పేషంట్లతో





మాట్లాడి ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను, మందుల లభ్యత వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు సిబ్బందితో కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వైద్య సేవల కోసం వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా భరోసానందించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి, బస్తీ దవాఖానాల నోడల్ అధికారి అహ్మద్, మెడికల్ అధికారి వివేక్, తదితరులు పాల్గొన్నారు.

### ముంపు ప్రాంతాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

వాజేడు జూలై 19 మేజర్ న్యూస్ సూర్య : మండలంలో భారీ వర్షాల నేపథ్యంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ వరద ఉధృతి వల్ల ముంపు ప్రభావితమయ్యే టేకులగూడెం, గుమ్మడి దొడ్డి, వాజేడు నాగారం, పూసురు,బొమ్మన్నపల్లి గ్రామాలలో పర్యటించారు . ముంపుకు గురవయ్య ప్రాంతాలలోశానిటేషన్, అత్యవసర వైద్య సేవలు, రీహాబిలిటేషన్ సెంటర్ల నిర్వహణ, రెస్క్యూ కిట్స్ లభ్యత, ఫ్యాగింగ్, దోమల నివారణ చర్యలు, మలేరియా కేసులు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని మండల స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డి సి ఓ సర్దార్ సింగ్, తహసిల్దార్, ఎం పి డి ఓ, ఎం పి ఓ తదితరులు పాల్గొన్నారు.





## పనులను త్వరగా పూర్తి చేయాలి

### అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి



పర్వతగిరి ( జూలై 19 )సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు గ్రామంలోని హైస్కూల్ లో అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను త్వరగా పూర్తిచేయాలని వరంగల్ అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ఆదేశించారు. శుక్రవారం ఆకస్మికంగా పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు గ్రామపంచాయతీలోని రైస్ మిల్లు మరియు పల్లె ప్రకృతి వనంను కూడా సందర్శించారు. జరుగుతున్న పనులను గూర్చి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ నాయక్ ఎంఎన్ఓ లింగారెడ్డి ఏపీవో సుశీల్ కుమార్ ఏపీఎం కృష్ణమూర్తి ఈసీ రాజు సిసి సుధాకర్ పంచాయతీ కార్యదర్శులు యాకూబ్ పాషా రాజు మరియు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏమైంది నందినగర్, హౌసింగ్ బోర్డ్ కాలనీల పరిస్థితి..?

**ఒక వైపు రోడ్డుమీద నీరుతో గుంతలు**

**మరో వైపు నిండుగా నిండిన డ్రైనేజ్ నీరుతో దుర్వాసన**

**డ్రైనేజీ లేక అస్తవ్యస్తం.. రోడ్లపైనే చెత్త చెదారం**

**నివాసాల మధ్యే నిలిచిన మురికి నీరు దానితో దోమలు మరియు పందులు నివాసం**

**చెరువులను తలపిస్తున్న మురుకునీరు డ్రైనేజ్ వ్యవస్థ**

**ఇదీ నందినగర్ మరియు హౌసింగ్ బోర్డ్ కాలనీలో దుస్థితి**

**ఇప్పటికైనా అధికారులు మరియు రాజకీయ నాయకులు నిద్ర లేవలని కోరుతున్నారు కాలనీవాసులు**



మహబూబాబాద్ రూరల్, జూలై 19, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ 31,32 వ డివిజన్ల పరిధిలోని నందిని నగర్ మరియు హౌసింగ్ బోర్డ్ కాలనీ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. రోడ్లు, డ్రైనేజీ కాలువలు, పారిశుధ్య లోపం తదితర కారణాలు ప్రజల పాలిట శాపంగా మారాయి. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. నంది నగర్ హౌసింగ్ బోర్డ్ మొత్తం మట్టి రోడ్ల తోని నివసిస్తున్నారు మట్టి రోడ్లపై స్కూల్ బస్సులు వంటి వాహనాలు వెళ్లడానికి వీలుపడని స్థితిలో ఉన్నాయి. కాలనీలో గృహనిర్మాణ పనులు చేసుకొనేవారు ఇసుక, ఇటుకలు, కంకర తదితర గృహనిర్మాణ మెటీరియల్ సరఫరా చేసుకోవడానికి వీలుగా రోడ్లు



లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పరిధిలో ఉండే మట్టి రోడ్ల పైన మనుషులు నడవడానికి కూడా వీలులేకుండా తయారయ్యాయి. డ్రైనేజీ కాలువల్లో సంవత్సరాల పాటు తరబడి పూడిక తొలగించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో మురికి నీరు కాలువల ద్వారా ప్రవహించడానికి వీల్లేకుండా లోతట్టు ప్రాంతాల్లోకి చేరి మురికి కుంటల్లా దర్శనమిస్తున్నాయి. ఇలా కాలనీలో అన్నిరకాల సమస్యలు తిష్టవేసినా అటు అధికారులు కానీ, ఇటు కౌన్సిలర్ కానీ పట్టించుకోకపోవడంతో ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికే కాలనీలోని అపరిశుభ్రత, దుర్గంధభరిత వాతావరణంతో సీజనల్ వ్యాధులు ఎక్కడ చుట్టుముట్టుతాయోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కాలనీలో మురికి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.







## రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజయ్యని సన్మానించిన బుర్ర దేవేందర్ గౌడ్



పరకాల రూరల్ జూలై 19 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ . సిరిసిల్ల రాజయ్య నీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవి చేపట్టిన శుభ సందర్భంగా వారి స్వగృహం నందు శుక్రవారం నడికుడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ పరకాల కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఆముదాల పెళ్లి మల్లేశం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. వారికి సిరిసిల్ల రాజయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేస్తే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి గ్రామంలో తెలియపరుస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని వారు అన్నారు.

## గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టాలి

### ఎంపీడీవో ఎం రామారావు



మరిపెడ,జూలై 19,మేజర్ న్యూస్(సూర్య): మండలంలోని అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టి దోమల నివారణ చర్యలు తీసుకోవాలని మరిపెడ ఇన్చార్జి ఎంపీడీవో ఎం.రామారావు అన్నారు. శుక్రవారం మండలంలోని గాలివారిగూడెం,అబ్బాయి పా లెం, తదితర గ్రామపంచాయతీలలో ఆయన పర్యటించి గ్రామపం చాయతీ సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వీధిలైట్లు వెలిగే విధంగా చూడాలని,పిచ్చి మొక్కల తొలగింపు చేసుకోవాలని,మంచినీటి కలుషితం కాకుండా జాగ్రత్తలు పడాలని,అవసరమైనంత బ్లీచింగ్ పౌడర్ ను అందుబాటులో ఉంచుకోవాలని,దోమల నివారణ కోసం పాకింగ్ నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను ఆయన ఆదేశిం చారు. మల్టీపర్పస్ వర్కర్స్ ఈ సీజన్ లో నిరంతరం గ్రామపం చాయతీకి అందుబాటులో ఉండాలని ఎలాంటి ప్రమాదాలు సంభవించిన స్పందించే విధంగా గ్రామపంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గ్రామాలలో ప్రభుత్వ ఉద్యోగులందరికీ భాగస్వామ్యం చేసుకొని సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఉప ఆరోగ్య కేంద్రాల్లో ఉన్నా సిబ్బంది,తండాలు వివిధ కాలనీలు తిరిగి ప్రజలకు మందులు పంపిణీ చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీలక్ష్మి, కరోబార్ యాదగిరి,ఫీల్ అసిస్టెంట్ రాయల రవి, ఏఎన్ఎం బోడ విజయ,గ్రామస్తులు ఒంటి కొమ్ము దేవేందర్ రెడ్డి,జిన్నా లచ్చయ్య, ఆశా కార్యకర్తలు, రహేళ,మాధవి,గ్రామస్థాయి ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం



కన్నాయిగూడెం, జులై 19 (మేజర్ న్యూస్ సూర్య): శుక్రవారం రోజున మంత్రి వర్యులు సీతక్క ఆదేశాల మేరకు మరియు ములుగు డీసీసీ అధ్యక్షులు పైడా కుల అశోక్ సూచనల మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రివర్యులు సీతక్క చిత్రపటానికి కన్నాయిగూడెం మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు తాటి రాజబాబు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యం. డి అప్సర్ పాషా హాజరైనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం మాట్లాడుతూ ఇటీవల ఎన్నికల్లో రైతులకి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రం ఎన్ని కష్టాల్లో ఉన్న ఆరు నూరైనా ప్రపంచం ఉక్కిరిబిక్కిరి అయినా ఆగస్ట్ 15వరకు రైతులకు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి అదే మాట ప్రకారం రైతులకి నిన్న 1లక్ష వరకు రుణమాఫీ చేసారన్నారు. ఈ నెల అఖరు వరకు లక్షన్నర, ఆగస్ట్ 15వరకు 2లక్షల రుణమాఫీ నేరుగా రైతుల ఖాతాలోకి చెల్లిస్తామని పేర్కొన్నారు. ఇచ్చిన మాట తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన రైతును రాజు చేయడమే ధ్యేయంగా ప్రతి క్షణం ప్రజల కష్టాలను తీర్చేది కాంగ్రెస్ పార్టీ ఇంకొద్ది రోజులలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో కొన్ని అమలు చేశామని మిగతావి కూడా అతిత్వరలోనే అమలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అబ్బు రమేష్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కటకం మల్లయ్య, కిసాన్ కాంగ్రెస్ మండల నాయకులు మాదాసు రాజేందర్, కన్నాయిగూడెం టౌన్ అధ్యక్షులు మంగళారపు సత్యం, మాజీ ఎంపీటీసీ తడకల మధుకర్ కాంగ్రెస్ మండల నాయకులు చీదరి సుమన్, కుంచర్ల ముత్తయ్య, మండల ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు చెర్ప పగడయ్య, మాజీ సర్పంచ్ బొగ్గుల నాగేశ్వరావు, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు చింతకుట్ల వెంకటయ్య, పూజారి సత్యనారాయణ, వనపర్తి రామయ్య, తొంగలి సత్యం, బుద్దె సత్యనారాయణ, మండల యూత్ నాయకులు ఆకుతోట సత్యనారాయణ, తాటి లచ్చులు, తిప్పనపల్లి వెంకట్, గంగరాజు, విజయ్, చంటి, ప్రశాంత్, శ్రీను, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల వీడ్కోలు సన్మాన కార్యక్రమం



కురవి జూలై 19, మేజర్ న్యూస్ (సూర్య): కురవి మండలం జుజుర్ తండా గ్రామం లో గల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రామకృష్ణ , సత్యనారాయణ లు బదిలీపై వెళ్తున్న సందర్భంగా తండా వాసులు వారిని ఘనంగా సన్మానించారు. సుమారు 12 సంవత్సరాలుగా విద్యను భోదించిన వారి సేవలను తండా వాసులు కొనియాడారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సత్యనారాయణ , రామకృష్ణ లు మాట్లాడుతూ పిల్లలతో 12 సంవత్సరాలుగా పెనవేసుకున్న అనుబంధం మరువలేనిదని వారన్నారు. కార్యక్రమంలో ధారావత్ విజయ్,డాక్టర్ ధారావత్ వీరన్న నాయక్ ధారావత్ దేవేందర్ నాయక్ బానోతు రవి నాయక్ ధారావత్ తిరుపనాయక్ బానోత్ కుల్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ పై కాంగ్రెస్ నాయకుల సంబరాలు

## సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి చిత్రపటానికి క్షీరాభిషేకం



చెన్నారావుపేట జూలై 19 (సూర్య మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రుణమాఫీ చేసినందుకు గాను మండలంలోని పాపయ్య పేట గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డిల చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం టపాసులు కాల్చి సంబరాలను జరుపుకున్నారు. రైతులకు రుణమాఫీ చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, పాపయ్యపేట గ్రామ అధ్యక్షులు కంచ ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అమీరుద్దీన్, మాజీ వార్డు సభ్యులు కన్నం వెంకన్న, మండల యూత్ కార్యదర్శి సునీల్, మేడి సంతోష్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కన్నం సందీప్, ఉప్పరి కొమురయ్య, ఉప్పరి నరసింహస్వామి, ఉప్పరి వీరస్వామి, కంచ అశోక్, తాళ్ల సమ్మయ్య, కోరె అశోక్, అబ్బదాసి సుధాకర్, జన్ను శ్రీకాంత్, అన్నబోయిన అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు



చెన్నారావుపేట జూలై 19 (సూర్య మేజర్ న్యూస్): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని అమీనాబాద్, పాపయ్యపేట, కోనాపురం గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించి అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి మందులు పంపిణీ చేసినట్లు వైద్యాధికారిని సరోజ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాలలో వర్షాలు పడుతున్నందున వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నదని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు ప్రతి రోజు కాచి వడపోసిన మంచి నీళ్ళు తాగాలని సూచించారు. దోమల నివారణకు దోమతెరలు వాడాలని అన్నారు. ముఖ్యంగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భవాని, సూపర్ వైజర్ సువార్త, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.



# జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ధర్మారం విద్యార్థులు

గీసుగొండ జులై 18 మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల రంగశాయిపేట ఉన్నత పాఠశాలలో 17 జూలై న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఫిట్ ఇండియా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ పోటీలలో గీసుగొండ మండలం ధర్మారం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు చెందిన ఓర్సు హరీష్, ఎస్ కిషోర్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచడం తో జులై 25 న హర్యాన లో జరిగే జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు వై.సాంబయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై సాంబయ్య, ఆర్ కుమారస్వామి, ఫిజికల్ డైరెక్టర్ బి వజ్ర ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ వై రాధిక, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు



జఫర్ గడ్, జులై 19 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో మొగల గాని వజ్రమ్మ మృతి చెందడంతో శుక్రవారం పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి వజ్రమ్మ పార్థివ దేహం పై పూలమాలేసి నివాళులర్పించారు. మీ కుటుంబానికి తన సంతాపాన్ని వ్యక్తపరిచే ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. పరామర్శించిన వారిలో మొగులగాని కుమారస్వామి, కన్నెబోయిన కుమారస్వామి, వాంకుడు పెద్ద శంకర్, మొదలగాని లక్ష్మయ్య, అలుగోజు అనిల్, కుమార్, గబ్బెట శివయ్య గ్రామ పార్టీ అధ్యక్షుడు వంగాల దయాకర్ పచ్చిమట్ల యాదయ్య మొగులగాని దర్గయ్య, మొగలగని అశోక్, మొగలగాని సాంబరాజు తదితరులు ఉన్నారు.

# వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

## డిఎంహెచ్ఓ మధుసూదన్

గణపురం జులై 19 మేజర్ న్యూస్ సూర్య: వర్షాకాలం సీజన్ లో వైద్య సిబ్బంది పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని డిఎంహెచ్ ఓ మధుసూదన్ అన్నారు. శుక్రవారం మండలంలోని నగరంపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని డిఎంహెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి పరిశీలించారు వర్షాకాలం సీజన్ లో ప్రజలు రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు వీధి వీధికి తిరిగి నీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.



# దివ్యాంగురాలిని అక్కున చేర్చుకున్న లయన్స్ క్లబ్



కురవి జూలై 19, మేజర్ న్యూస్ (సూర్య): కురవి మండల కేంద్రనాకి చెందిన దివ్యాంగురాలు శ్రావణిని మహబూబాబాద్ జిల్లా లయన్స్ క్లబ్ శాఖ అక్కున చేర్చుకుంది.తల్లిమరణించడం, తండ్రి ఆరోగ్యం సరిగా లేక ఇబ్బందిపడుతున్న శ్రావణి ధీన స్థితిని చూసి చలించిన మహబూబాబాద్ లయన్స్ క్లబ్ అద్యక్షులు యాళ్ళ మురళీధర్ రెడ్డి,సిడబ్ల్యుసి చైర్మన్ నాగవాణికి సమాచారమిచ్చారు. చైర్మన్ నాగవాణి పర్యవేక్షణలో శుక్రవారం హైదరాబాద్ లోని చైల్ వెల్ఫేర్ హోమ్ కు తరలించారు. అమ్మాయి దీనగాధను సామాజిక మాధ్యమాల ద్వారా వెలుగులోకి తెచ్చిన గంగరబోయిన రఘు ను పలువురు అభినందించారు .కార్యక్రమంలో వైద్యులు రాపర్తి శ్రీనివాస్, పిడమర్తి ప్రశాంత్ వేమిశెట్టి శ్రీను,మేడి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# బురదమయమైన కాలని రోడ్డును సందర్శించిన ఎంపీడీవో



చెన్నారావుపేట జూలై 19 (సూర్య మేజర్ న్యూస్): బురదమయమైన అమీనాబాద్ గ్రామంలోని మామిండ్లపెల్లి కాలని రోడ్డును చెన్నారావుపేట ఎంపీడీవో గడ్డం దయాకర్ సందర్శించారు. కాలని రోడ్డు బురదమయంగా ఉందని 17వ తేదీన బుధవారం కాలని వాసులు నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఆయన శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాలని నుండి వ్యవసాయ భూములకు వెళ్లే రహదారి అని ట్రాక్టర్లు వెళ్లడం మూలంగా బురద మయంగా మారిందన్నారు. వెంటనే మొరం పోయించి బురదమయం కాకుండా చూస్తామని తెలిపారు. ఆయన వెంట ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి నిట్టు ఉన్నారు.

# కాంగ్రెస్ హయాంలో రైతులకు పెద్దపీట



మరిపెడ,జూలై 19,మేజర్ న్యూస్(సూర్య):కాంగ్రెస్ హయాంలోని రైతులకు పెద్దపీట అని ఇచ్చిన మాట తప్పకుండా రుణమాఫీ చేయడం రైతు కళ్ళల్లో సంతోషం చూడడం రేవంత్ రెడ్డి ఆశయమని కాంగ్రెస్ పార్టీ గ్రామ యువ నాయకులు జర్పుల కళ్యాణ్ అన్నారు.శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు తెలంగాణలో ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ శ్రీకారం చుట్టడం మీ లక్ష్యంగా పనిచేశారని రైతులకు వ్యవసాయానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపిఠ వేశారన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీ చేస్తామన్న సంగతి అందరికీ తెలిసిందే ఈ విధంగా మొదటి విడత లక్ష రూపాయలు మాఫీ చేయడం జరిగిందన్నారు.పంద్రాగస్టు లోపు మొత్తం రుణమాఫీ చేసే దిశగా రూపకల్పన చేశారని తెలంగాణ రైతాంగం సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటారని భారతదేశం చరిత్రలోనే కనివిని ఎరుగని రైతుల రుణమాఫీ చేయడం అంటే సామాన్య విషయం కాదని ఇచ్చిన మాట తప్పకుండా నెరవేర్చిన మహానీయుడని ఆయన కొనియాడారు.

## శాకాంబరీ అవతారంలో భద్రకాళి మాత



కురవి, జూలై19, మేజర్ న్యూస్ (సూర్య): భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ఆషాఢ మాస శాకాంబరీ ఉత్సవాలను పురస్కరించుకొని మహిళలు కూరగాయలతో భద్రకాళీ అమ్మ వారిని, శ్రీ వీరభద్రస్వామి స్వామి వారి ని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అలంకరించుటకు పురాణ ఇతివృత్తం ఏమనగా ఇలా అమ్మవారి ని అలంకరిస్తే కరువు కాటకాలు తొలగిపోయి, పాడి పంటలు పశుపక్ష్యాదులు సుభిక్షంగా ఉంటాయని తెలిపారు.

## ప్రజాపాలన సేవ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ప్రజా పాలన సేవా కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**



గోవిందరావుపేట జులై 19 (మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రజా పాలన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలు రాని దరఖాస్తుదారులు ప్రజా పాలన సేవా కేంద్ర ద్వారా డేటా సవరణ (కరెక్షన్ ) చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం గోవిందరావుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసి, ప్రజా పాలన దరఖాస్తులు పరిష్కరిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి, ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించిన విషయం విదితమే. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పథకాలు పొందలేకపోతున్న అర్హులైన వారికి లబ్ధి చేకూర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను కొనసాగిస్తోందని అన్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ దరఖాస్తుదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని 10026 దరఖాస్తులను గ్రామపంచాయితీల వారీగా డేటా తయారు చేసి గ్రామ పంచాయితిలలో ముందస్తు సమాచారం తెలిపి సంబంధిత గ్రామాల్లో ఒక రోజు సేవా కేంద్రం ఏర్పాటు లోపాలను సవరించి, పరిష్కారానికి ఆస్కారం ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. సాంకేతిక సమస్యలతో కూడిన దరఖాస్తుల సమగ్ర వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. అర్జీదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలపై సానుకూలంగా స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ సాజిదా బేగం, సీనియర్ అసిస్టెంట్ దుర్గేష్, జూనియర్ అసిస్టెంట్ ఇక్బాల్, ఆపరేటర్ ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.



# అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ ప్రతినిధి, జూలై 19, మేజర్ న్యూస్: అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆరు మండలాల ఎంపిడిఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో తెలంగాణ పంచాయతీరాజ్ యాక్ట్, 2018పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అధికారి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సమావేశ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అధికారులందరూ ప్రజలతో మమేకం కావాలని తెలిపారు.

**ప్రతి బుధవారం అంగన్వాడీల సందర్శన**

ప్రతి బుధవారం పంచాయతీ కార్యదర్శులు జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, చిన్నారుల వయసు తగ్గ ఎత్తు, బరువు కొలతలను, కేంద్రాలకు వచ్చే పప్పు, గుడ్లు తదితర ఆహార సరకుల నాణ్యతా ప్రమాణాలు, గుడ్ల పరిమాణం, వంట చేసే పాత్రలను, వంటలను రుచి చూడాలని, అంగన్వాడీల పరిశుభ్రతను, అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించాలని సూచించారు.

**ప్రతి గురువారం పాఠశాలల తనిఖీ....**

ప్రతి గురువారం మండల ప్రత్యేక అధికారులతో పంచాయతీ కార్యదర్శులు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, మధ్యాహ్న భోజన పథకంపై ఆరా తీయాలని, విద్యార్థులకు అందించే ఆహారం మెనూ ప్రకారం అందిస్తున్న విధానాన్ని, వంట గదిలో పరిశుభ్రత చర్యలు పాటించే విధానాన్ని, సరకుల నాణ్యత, స్టాక్ రిజిస్టర్లు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, విద్యార్థుల అటెండెన్స్, తదితర వాటిని తనిఖీ చేయాలని తెలిపారు. విద్యార్థులు చేతుల శుభ్రత పాటించాలని, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని, వారితో మమేకమై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులు ప్రతిరోజూ బడికి రావాలని, ఎవరైనా విద్యార్థి పాఠశాలకు హాజరు కాకపోతే వారి తల్లిదండ్రులతో మాట్లాడి, బడికి వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ప్రతి మంగళవారం డ్రై డే నిర్వహించాలి.....**



గ్రామ పంచాయతీలలో ప్రతి మంగళవారం డ్రై డే నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఇందులో భాగంగా డ్రై డే కార్యక్రమాలు చేపట్టాలని, పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా రోడ్లు, డ్రైనేజీ లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గ్రామాల్లో శానిటేషన్ అమలు విధానాన్ని రూపొందించుకోవాలని, వానాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఎక్సటెన్సివ్ డ్రై డే కార్యక్రమాల ద్వారా నీటి నిల్వలు లేకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, గ్రామాల వారీగా నివేదికలను సమర్పించాలని, పంచాయితీల్లోని ప్రతి ఇంటికి ర్యాలీగా వెళ్లి, నీటి నిల్వలు లేకుండా దోమల నివారణకు అవగాహన కల్పించాలని సూచించారు.

**ప్రతి శుక్రవారం మొక్కల సంరక్షణకు వాటరింగ్ డే....**

ప్రతి శుక్రవారం గ్రామ పంచాయతీలలో మొక్కల సంరక్షణకు వాటరింగ్ డే కార్యక్రమం నిర్వహించాలని, మాన్సూన్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు గ్రామాలను సందర్శించి, పర్యవేక్షించాలని ఆదేశించారు.

**రాష్ట్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలి....**

మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల ద్వారా అర్హులైన మహిళలను గుర్తించి, పాడి, కోళ్ళు, మీ-సేవ, సోలార్ యూనిట్ల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాల అమలును విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, వారు అమలు తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

**వీధి కుక్క కాట్లపై అవగాహన కల్పించాలి....**

వీధి కుక్క కాట్లపై గ్రామ పంచాయతీలలో విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టి, అవగాహన కల్పించాలని, గ్రామ పంచాయతీల ప్రధాన కూడళ్లలో, పాఠశాలల వద్ద కుక్క కాట్ల నివారణకు అవగాహన పోస్టర్లను ఏర్పాటు చేయాలని, చెత్తా చెదారం లేకుండా తగిన జాగ్రత్తలు పాటించే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో జెడ్పీ సీఈవో అనిల్ కుమార్, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై సత్వరమే స్పందించాలి

**బాధితులకు అండగా నిలవాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**




భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 19 మేజర్ న్యూస్:ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో అధికారులు సత్వరమే స్పందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో ఎస్సి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అట్రాసిటి కేసుల్లో ప్రభుత్వ యంత్రాంగం బాధితులకు అండగా నిలవాలని ఆయన సూచించారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులు, అవాంఛనీయ సంఘటనలు జరిగితే చట్ట ప్రకారం వెంటనే కేసులను నమోదు చేయాలని పేర్కొన్నారు. పోలీస్ అధికారులు కేసులు నమోదు చేసి బాధితులకు అండగా ఉండాలని, అలాంటి వారికి మనోధైర్యం కల్పించాలని అన్నారు. లైంగిక దాడులు, హత్యకు గురైన బాధిత కుటుంబాలకు సత్వరమే న్యాయం అందించడంతో పాటు వారికి పరిహారం అందించడం, దాడులకు పాల్పడిన వ్యక్తులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై ఫిర్యాదులు అందిన వెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. చార్జిషీట్ ఫైల్ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని పెండింగ్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మంగిలాల్, డీఎస్పీలు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు అంబాల చంద్ర మౌళి, రాసపల్లి భద్రయ్య, బోడ రాజు, గుగులోతు సంతోష్ నాయక్, భీమని సారయ్య, సూర్యదేవర వనిత, కనకాల రజిత, కె.శ్యాంప్రసాద్, అమృత వర్షిణి అక్షర స్వచ్ఛంద సేవా సొసైటి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌హెచ్‌జీలకు మహిళా శక్తి పథకంపై అవగాహన కల్పించండి

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### బ్యాంకర్లు, మెప్మా అధికారులు సిబ్బందితో సమావేశం

వరంగల్ టౌన్, జూలై 19, మేజర్ న్యూస్: స్వయం సహాయక మహిళా సభ్యులకు మహిళ శక్తి పథకంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో శుక్రవారం బ్యాంకర్లు, మెప్మా అధికారులు, సిబ్బంది తో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ మహిళ శక్తి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని మహిళలు ఆర్థిక పురోభివృద్ధి సాధించాలానే లక్ష్యం తో స్వయం సహాయ మహిళ బృంద సభ్యులు బృందాల వారిగా





వ్యక్తిగతంగా వివిధ రకాల ఉపాధి యూనిట్లను ఏర్పరచుకొని వ్యాపార వేత్తలుగా ఎదగడానికి ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తుందని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ క్యాటరింగ్ క్యాంటీన్ లు ఈవెంట్ మేనేజ్మెంట్ కన్స్ట్రక్షన్ మెటీరియల్ తదితర 8 రంగాల్లో సభ్యులకు బ్యాంక్ ల ద్వారా కమ్యూనిటీ ఆర్గనైజర్ల సహకారం తో రుణాలు అందజేస్తారని పేర్కొన్నారు. బల్దియా వ్యాప్తం గా కనీసం 600 మంది సభ్యులకు వ్యక్తిగతం గా రుణాలు అందించాలని ఎస్ హెచ్ జీ మహిళా సంఘాల కు ఇట్టి పథకం పై అవగాహన కలిగించి వారిని ప్రోత్సహించి యూనిట్లు ఇప్పించే బాధ్యత మెప్మా అధికారులు సిబ్బంది తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన సమగ్ర ప్రణాళిక తయారు చేసి అమలు చేయాలని, వారం లోగా లోన్ గ్రౌండ్ అయ్యేలా చూడాలని బ్యాంకర్ లకు సూచించారు. తొలి దశ లో భాగం గా బ్యాంకర్ లు రూ.32 కోట్లు రుణం అందజేస్తారని ఈ సందర్భం గా కమీషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ ఈ కృష్ణ రావు, సెక్రెటరీ విజయలక్ష్మి , టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్ ,ఎల్ డి ఎం రాజు, శ్రీ నిధి రీజనల్ మేనేజర్ అశోక్, టి ఎం సి రమేష్ ,బ్యాంకు మేనేజర్ లు సి ఓ లు తదితరులు పాల్గొన్నారు

## ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్



జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 19, మేజర్ న్యూస్: ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారులు చేసుకునే దరఖాస్తులలో లోపాలను సవరించేందుకు ప్రజాపాలన సేవా కేంద్రం ఎంతగానో ఉపయోగ పడుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లో ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రం ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన



కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునే ప్రక్రియలో పొరపాట్ల ను సరిచేసేందుకు ఈ ప్రజాపాలన సేవా కేంద్రం ఉపయోగ పడుతుందన్నారు. జిల్లా కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయం లోను, మున్సిపాలిటీ కార్యాలయం లలో ఏర్పాటు చేశామని, ప్రజలకు మరింత చేరువగా సేవల అందించాలని ఉద్దేశ్యం తో కలెక్టరేట్ లో కూడా ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ. రవీందర్, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఈ. డి.ఎం.గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపాలిటీ అధికారులు ఇస్తున్న నోటీసులను

# తక్షణమే నిలుపుదల చేయండి

### సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు మెమోరండం

హనుమకొండ, జూలై 19, మేజర్ న్యూస్: చెరువులు, కుంటలలో పేదలు మధ్యతరగతి ప్రజలు వేసిన ఇండ్లను కూల్చివేయానీ హైకోర్టు డైరెక్షన్ పేరుతో మున్సిపాలిటీ అధికారులు ఇస్తున్న నోటీసులను తక్షణమే నిలుపుదల చేయాలని ఆ భూములలో గత 30 సంవత్సరాల నుండి ఇండ్లు వేసుకొని నివాసం ఉంటున్న పేదలకు భూమి బదులాయించి పట్టాలు ఇవ్వాలని సిపిఎం ప్రతినిధి బృందం కలెక్టర్ ప్రావీణ్య కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ను కలెక్టర్ కార్యాలయంలో కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సిపిఎం ప్రతినిధి బృందం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి మాట్లాడుతూ హనుమకొండ నగరంలో ఉన్న బంధం చెరువు, గోపాలపురం చెరువు, కోట చెరువు, భద్రకాళి చెరువులను ఆక్రమించారనే పేరుతో పేదలు నివసిస్తున్న నాగేంద్రనగర్, ప్రగతినగర్, వీవర్స్ కాలనీ తదితర కాలనీలలో హైకోర్టు ఆదేశాల పేరుతో మున్సిపల్ అధికారులు పేద, మద్యతరగతి ప్రజలకు గత 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారని తెలిపారు . మునిసిపాలిటీ నుండి ఇంటి నెంబర్ తీసుకొని వాటర్ ఇంటి పనులు చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. కరెంటు బిల్లులు కడుతున్నారని , అక్కడే అన్ని రకాల ప్రభుత్వ గుర్తింపులు వారికి ఉన్నాయని మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చి కూల్చివేస్తామని చెప్పడం తో వారు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. దీంతో ఆయా ప్రాంతాలలోని ప్రజలు భయాభ్రాంతులకు, అభద్రతకు గురౌతున్నారని ఇండ్లు కూలిస్తే వీరికి ఎలాంటి ఆధారం లేకుండా రోడ్డున పడే పరిస్థితి ఉంటుందని పేర్కొన్నారు. బందం చెరువు పరిధిలో ఇప్పటికే అనేక ప్రభు



త్వ కార్యాలయాలకు, వివిధ వర్గాలకు పిఎఫ్, డిఆర్డిఒ, కాజీపేట తాసిల్దార్ కార్యాలయం, మూగ చెవిటి, ఫోరెన్సిక్ ల్యాబ్, ఎక్స్ సర్వీస్ అధికారులకు, విలేఖరులకు, కుల సంఘాలకు ప్రభుత్వమే స్థలాలు కేటాయించారనీ తెలిపారు. గత 30 సంవత్సరాల నుండి పేద, మద్యతరగతి ప్రజలు వేసుకొన్న ఇండ్లకు రక్షణ కల్పించి ఆ భూమిని బదిలాయించి పట్టాలు ఇవ్వాలని ఆయన కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవ రెడ్డి, జి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.



## ఘనంగా సలీం జన్మదిన వేడుకలు

కాశీబుగ్గ , జూన్ 19, మేజర్ న్యూస్ గ్రేటర్ వరంగల్ వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్ సుందరయ్య నగర్ కాలనీకి చెందిన మాజీ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎండి సలీం జన్మదిన వేడుకలు ఏనుమాముల మార్కెట్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ ప్రెసిడెంట్ అడుప మహేష్ విచ్చేసి కేక్ కట్ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బర్త్ డే సందర్భాల్లో భాగంగా నిరుపేద కుటుంబాలకు అన్నదాన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఏనుమాముల గ్రామ అధ్యక్షుడు సౌరం అభిలాష్, పాలకుర్తి ప్రసాద్, కేతిరి వెంకటేశ్వర్లు, కన్నం కుమార్, గజ్జి రతన్, రాజేష్ , మనోహర్, యూత్ నాయకులు పిట్ట సుధీర్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలు చైతన్యవంతులు



## వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కాటారం తాసిల్దార్ నాగరాజు



కాటారం, జులై 19, మేజర్ సూర్య న్యూస్: మండలంలో ప్రస్తుతం వాగులు వంకలు వృద్ధుతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు, గొర్ల కాపరులు, చేపల వేటకు వెళ్లే వేటగాళ్లు ను వాగులు చెరువులు తదితర వాటి దగ్గరికి వెళ్లకుండా కట్టడి చేయాలని కార్యదర్శులకు కాటారం తాసిల్దార్ నాగరాజు సూచించారు. శుక్రవారం పోతుల వాయి, అలువాగు,ఓడిపిలవంచ గ్రామాలలోని కల్వర్టు పరిశీలించారు, మండలంలో పలు వాగులు పొంగి ప్రవహిస్తున్న కారణంగా పరిహాక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండగా ప్రమాదాల సంభవించే అవకాశం ఉన్నందున రైతులు, గొర్ల కాపర్లు వరద ఉధృతి ఎక్కువగా ఉన్న సమయాల్లో దాటవద్దని అన్నారు. వాగుల వరద ఉధృతి తగ్గేవరకు ప్రజలు ఇంటిపట్టున ఉండాలని కోరారు. ప్రమాదాలు జరగకుండా కల్వర్టుల వద్ద భారీకేట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాసిల్దార్ వెంట ఎంపీడీవో అడ్డూరిబాబు, ఆర్ ఐ వెంకన్న, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి లు తదితరులు పాల్గొన్నారు.

### నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

### సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డా. పల్లెపడు దామోదర్

ఆత్మకూరు జూలై 19, (సూర్య న్యూస్): మహిళలలో చైతన్య వంతులై అన్ని రంగాల్లో రాణించడమే సాధికారత అని సర్వోదయ యూత్ ఆర్గనైజషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. శుక్రవారం ఉదయం ఆత్మకూరు మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన మండలస్థాయి స్వయం సహాయక సంఘం లీడర్ల కు లింగాధారిత హింస పై శిక్షణ కార్యక్రమం కు ముఖ్యఅతిథి పాల్గొని మాట్లాడారు.సర్వోదయ సంస్థ సామాజిక అభివృద్ధి లో భాగం గా వివిధ వర్గాలతో పని చేస్తూ, ప్రత్యేకం గా మహిళల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నా దని అన్నారు.మహిళ లు ఎంతో శక్తి వంతులని కుటుంబ భాద్యతలతో పాటు ఎన్నో రంగాలలో తమ ప్రతిభ ను చాటుతున్నారని అన్నారు. అలాగే సమస్య లకు, హింస కు గురైన మహిళలకు సరైన సహకారం అందించినట్లయితే ఆమెకు, కుటుంబానికి మంచి భవిష్యత్






ఇచ్చినట్లు అవుతుంది అని అన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా లో సర్వోదయ సంస్థ సమస్య లలో ఉన్న 27వేల కుటుంబాలకు సహకారాన్ని అందించిందని అన్నారు. మహిళలు గ్రామాలలోని మహిళా సమస్యలు గుర్తించి పరిష్కార దిశగా అందరు పనిచేయాలని కోరారు. కార్యక్రమం లో అతిధి గా విచ్చేసిన ఆత్మకూరు ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు కుటుంబం నుండే వివక్ష ను నివారించి, ఆడవారి ప్రాధాన్యత ను చెప్పే విధంగా ఉండాలి అని అన్నారు. కార్యక్రమం సమన్వయకర్త అడ్వకేట్ గోపు వనజ మహిళా చట్టాలు, రక్షణ వ్యవస్థ లను వివరించారు. ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజ్ మాట్లాడుతూ మహిళలపై హింసకు కారణాలు వివరిస్తూ, హింసలేని సమాజాన్ని మహిళలకు అందించడం మన భాద్యత అని అన్నారు. ఈ కార్యక్రమం లో ట్రైనింగ్ కో ఆర్డినేటర్ ఇందిర, ఫీల్ ఆఫీసర్ రవీందర్, క్లస్టర్ కో ఆర్డినేటర్ శ్రీలత, సఖి కేస్ వర్కర్ వినీల, ఆయా గ్రామల స్వయం సహక గ్రూపు ప్రతినిధులు పాల్గొన్నారు

## ప్రజాపాలన దరఖాస్తులు పరిష్కరించాలి

### సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి




హసన్ పర్తి, జులై 19, మెజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజా అవసరాలు చెప్పండి అని దరఖాస్తులు తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ప్రజా పాలన దరఖాస్తులను పరిష్కరించక పోవడాన్ని నేదునూరి జ్యోతి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు తీవ్రంగా ఖండించారు. ప్రజా పాలన దరఖాస్తులను వెంటనే పరిష్కరించి దళిత, బహుజన, వెనుకబడిన పేదలని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శుక్రవారం రోజున సిపిఐ హసన్ పర్తి మండల సమితి ఆధ్వర్యంలో మండల తహశీల్దారు ఆఫీసు ముందు దోమ రాకేష్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించి ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన నేదునూరి జ్యోతి మాట్లాడుతూ మాటల్లో ప్రజా పాలన అని చెప్పుతున్నారు తప్ప నిజమైన నిరుపేదలకు సెంటు గుంటలేని దళిత బహుజనులకు ఇప్పటివరకు ఇంటి స్థలం కేటాయించి ఒక్క ఇల్లు నిర్మించి ఇచ్చిన దాఖలా లేకపోవడం సిగ్గుచేటైన విషయమని పేర్కొన్నారు. అనంతరం బి కే ఎం యు జాతీయ నాయకులు మోతె లింగారెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా వంగపాడులో పెగడపల్లిలో, గుండ్ల సింగారంలో, పలువెల్పులలో గుడిసెలు వేసుకొని అష్ట కష్టాలు పడుతున్నారని వెంటనే వారికి నివాస స్థలాల పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల సిపిఐ కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి నేదునూరి రాజమౌళి, మండల సిపిఐ సహాయ కార్యదర్శులు రేణిగుంట్ల రాజయ్య, దోమ మధున, జ్యోతి ,భరత్ , గోపి బుచ్చిరెడ్డి సాగర్, పెగడపల్లి వెంకటలక్ష్మి, రాధమ్మ, సురేఖ మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## జీవకోటి మనగడకు మొక్కలే ప్రాణాదారం

### డీఎస్పీ సంపత్ రావు

చిట్యాల, జూలై 19 మేజర్ న్యూస్: రోజురోజుకు పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని నివారించడానికి, జీవకోటి మనుగడకు మొక్కలే ప్రాణాధారమని, భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వన మహోత్సవంలో భాగంగా చిట్యాల పోలీస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మండల కేంద్రం నుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన అనంతరం డిఎస్పి సంపత్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని ప్రతి ఇంటి ముందు మొక్కలను నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని కోరారు. గ్రామాలలోని యువత చెడు మార్గాల లో పయనించకుండా గ్రామాల అభివృద్ధి కోసం తమ వంతుగా పాటుపడాలని సూచించారు. రానున్న తరానికి ఆక్సిజన్ కొరత లేకుండా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలన్నారు. విద్యార్థులు మొక్కలు నాటడం వలన కలిగే లాభాలను వివరించారు.ఈ కార్యక్రమంలో సీఐ దగ్గు మల్లేష్ యాదవ్, ఎస్ఐ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో జయశ్రీ, ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాం రఘుపతి, రెండో ఎస్ఐ శాఖన్, ఏఎస్ఐ సమ్మిరెడ్డి, ఉపాధ్యాయులు నీలిమా రెడ్డి, పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

### సీఎం రేవంత్, ఎమ్మెల్యే దొంతి చిత్ర పటానికి పాలాభిషేకం



నర్సంపేట జూలై 19 మేజర్ న్యూస్ (సూర్య) : కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ల చిత్ర పటాలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నర్సంపేట చైర్మన్ బొబ్బాల రమణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పాలాభిషేకం చేసి సీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కల్ల పెళ్లి రవీందర్ రావు, డిసిసిబి బ్యాంకు మేనేజర్ ,వైస్ చైర్మన్ మెర్గు శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్లు బైరి జనార్దన్ రెడ్డి, దామెర రవి ,కోమన్ల రాజి రెడ్డి పాల్వాయ్ రాము, మహేశ్వరం మాజీ సర్పంచ్ మాడుగుల నిరంజన్ రెడ్డి, విడిమాలపు మధు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఆఫ్ ఇండియా అవగాహన సదస్సు



కాశిబుగ్గ జూలై 19 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ ఓ సిటీ గ్రౌండ్లో బ్యాంక్ ఆఫ్ ఇండియా రైతులకు మరియు డ్వాక్రా గ్రూప్ మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంకులు జాతీయకరణ దినోత్సవం సందర్భంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రగతి ఇండస్ట్రియల్ ఎస్టేట్ బ్రాంచ్ మరియు వరంగల్ బ్రాంచ్ ఈరోజు కిసాన్ మహా వేడుక ప్రగతి బ్రాంచ్లో జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జోనల్ మేనేజర్ హితేంద్రనాథ్ శ్రీవాస్తవ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మరియు వ్యవసాయ సంబంధిత రుణాల గురించి క్లుప్తంగా వివరించారు వివిధ రకాల లోన్స్ గురించి సంబంధించిన సమాచారం తెలియజేశారు.రైతులు మరియు డ్వాక్రా గ్రూపు మహిళలకు సాంక్షన్ లెటర్స్ అందజేశారు.ఈ సందర్భంగా రైతులని మరియు ఆర్సీలను సన్మానించారు.ఈ సదస్సులో చీఫ్ మేనేజర్ సురేంద్ర సింగ్ చౌహాన్,బ్యాంకు యొక్క ముఖ్య అధికారులు బి రాజేష్,బి గోపికృష్ణ,కొండి మధుకర్ గౌడ్,పోరిక విటల్ కుమార్,ఏ శ్రీనివాస్,జీ కరుణ శ్రీ,ఆర్పీలు మరియు రైతులు పాల్గొన్నారు.